జాతీయ వార్తను ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.కామ్‌లో
కూడా వీక్షించవచ్చు.

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

# జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..

జాతీయ వార్త తెలుగు దినపత్రిక

మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రికలో ప్రచురిస్తాం. మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి తీసుకువెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761

epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

ఆదివారం | 25-1-2026 | శ్రీకాకుళం | సంపుటి: 3 సంచిక: 572 పేజీలు: 4 వెల : రూ.7





## నేత్రపర్వం.. ఆదిత్యుని..


# నిజరూప దర్శనం

* అర్ధరాత్రి నుంచి స్వామి వారికి క్షీరాభిషేకం
* పట్టువస్త్రాలు సమర్పించిన మంత్రులు అచ్చెన్నాయుడు, రామ్మోహన్‌నాయుడు
* అభిషేకం అనంతరం భక్తులకు సర్వదర్శనం
* ఆదిత్య నామస్మరణతో మార్మోగిన అరసవల్లి
* అర్ధరాత్రి నుంచి బారులు దీరిన భక్తులు
* కిటకిటలాడిన క్యూలైన్లు
* రద్దీగా దాతలు, వీఐపీల లైన్లు
* ఎక్కడికక్కడ బారికేడ్లతో భక్తులకు ఇక్కట్లు
* కమాండ్ కంట్రోల్ రూమ్ నుంచి ఎస్పీ పర్యవేక్షణ

శ్రీకాకుళం, జనవరి 24 (వార్త): రథసప్తమి వేడుక అరసవల్లి సూర్యనారాయణస్వామి దేవస్థానంలో అత్యంత వైభవంగా ప్రారంభమైంది. శనివారం అర్ధరాత్రి దాటాక స్వామి వారి మూలవిరాట్టుపై పంచామృతాల అభిషేకం జరిగింది. రాష్ట్ర పండుగ కావడంతో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు.. స్వామి వారికి ఆలయ సంప్రదాయం ప్రకారం మేళతాళాలతో పట్టువస్త్రాలను అందజేశారు. ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ, ఆలయ ఈఓ ప్రసాద్‌తో పాటు నేతలు, ఉన్నతాధికారులు స్వామి వారి తొలిపూజల్లో పాల్గొన్నారు. ప్రధానార్చకులు ఇప్పిలి శంకరశర్మ ఆధ్వర్యంలోనే అర్చక స్వాముల వేదమంత్రోచ్ఛరణలు, మంగళధ్వనుల మధ్య శాస్త్రోక్తంగా అభిషేక సేవ ప్రారంభించారు. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్‌తో పాటు పలువురు ఎమ్మెల్యేలు తమ కుటుంబీకులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అర్ధరాత్రి ఒంటి గంట నుంచే సర్వదర్శనాలకు భక్తులకు అనుమతించారు. ఉదయం 7 గంటల వరకు క్షీరాభిషేకం, ఆ తర్వాత స్వామి వారి నిజరూప దర్శనం భక్తులకు కల్పించారు. అర్ధరాత్రి నుంచి భక్తుల రద్దీ కొనసాగింది. విద్యుత్ కాంతులతో అరసవల్లి ధగధగలాడింది. క్యూలైన్నీ భక్తులతో కిటకిటలాడింది. అరసవల్లి జంక్షన్ నుంచి సింహద్వారం వరకూ ఎక్కడికక్కడ బారికేడ్లు ఏర్పాటు చేయడంతో భక్తులు కొంత ఇబ్బందులు పడ్డారు. అయితే క్యూలైన్లలో తోపులాటలు చోటుచేసుకోకుండా పోలీసు శాఖ గట్టి చర్యలు చేపట్టింది. ఎక్కడికక్కడ పోలీసులు గస్తీ కాయడంతో క్యూలైన్లలో భక్తులు ముందుకుసాగారు. ఆరోగ్య ప్రదాత అరసవల్లి సూర్యనారాయణ స్వామి వారి ఆలయంలో నిర్వహించనున్న రథసప్తమి మహోత్సవాలను ప్రశాంతంగా, సురక్షితంగా, క్రమబద్ధంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. విశాఖపట్నం రేంజ్ ఐజి గోపీనాథ్ జట్టి, జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి శనివారం సాయంత్రం ఆలయ పరిసరాల్లో చేపట్టిన పోలీసు బందోబస్తు, భద్రతా చర్యలు, క్యూ లైన్ల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ, భక్తుల సౌకర్యాల ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. భక్తులకు ఎటువంటి ఆటంకాలు, అసౌకర్యాలు కలగకుండా ప్రశాంతంగా దర్శనం కల్పించే విధంగా అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించాలని ఐజి సూచించారు. భద్రతా పరంగా సీసీ కెమెరాల పర్యవేక్షణ, డ్రోన్ నిఘా, కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర మానిటరింగ్ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.











## జ్ఞానభారతిలో బాలికా దినోత్సవం

**ఇచ్ఛాపురం, జనవరి 25 (వార్త):** జాతీయ బాలికా దినోత్సవం, అంతర్జాతీయ విద్యా దినోత్సవాలను జ్ఞాన భారతి పాఠశాలలో కార్యదర్శి సీఈఓ జోహార్ ఖాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జోహార్ ఖాన్ మాట్లాడుతూ జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా బాలికలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ బాలికలు విద్యలో అత్యంత ప్రతిభ కనబరుస్తూ, అందరి మన్ననలు పొందాలని ఆకాంక్షించారు. సమాజంలో బాలికల పట్ల అసమానతలు తొలగించాలని, సమాన అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భేటీ పడావో బేటీ బచావోనినాదాన్ని ప్రతి ఒక్కరూ అనుసరించాలని కోరారు. బాల్యవివాహాలను వ్యతిరేకించాలని బాలికల సర్వతోముఖాభివృద్ధికి అనువైన వాతావరణం కల్పించాలని అన్నారు. సమాజంలో విద్య ప్రాధాన్యతను చాటేందుకు ఐక్యరాజ్యసమితి 2018 నుంచి జనవరి 24 ను అంతర్జాతీయ విద్యా దినంగా ప్రకటించిందని తెలిపారు. ప్రపంచంలో శాంతి, సౌభ్రాతృత్వాలు నెలకొల్పడంలో విద్య ప్రధాన పాత్ర పోషిస్తుందని అన్నారు. ప్రపంచ పురోగతిలో విద్య ముఖ్యభూమిక వహిస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో కార్యనిర్వాహక ట్రస్టీ వజ్రపు రమణమూర్తి, చైల్డ్ లైన్ అధికారి జాస్మిన్, మేనేజర్ ప్రమోద్‌కుమార్, అదనపు పరిపాలన అధికారిని సయ్యదా సుల్తానా, ట్రాన్స్ పోర్ట్ మేనేజర్ అలీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.



# పరిశుభ్రతను ప్రతి ఒక్కరూ పాటించాలి

### -అధికారులు పనితీరు మెరుగుపరుచుకోవాలి
### -ఎమ్మెల్యే మామిడి గోవిందరావు

**మెళియాపుట్టి జనవరి 24(వార్త):** పరిసర ప్రాంతాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత, గ్రామాల పరిశుభ్రత పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎమ్మెల్యే మామిడి గోవిందరావు అన్నారు. మండలంలో గల బందపల్లి ఆశ్రమ పాఠశాలలో శనివారం నాడు జరిగిన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి చేపట్టిన ఈ స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పట్ల ప్రతి ఒక్కరూ బాధ్యత వ్యవహరించి పరిశుభ్రత పాటించాలని గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు.

బందపల్లి గ్రామంలో ఎమ్మెల్యే మావిడి గోవిందరావు చీపురు పట్టుకుని పరిశుభ్రత చేయడంతో పాటు మొక్కలు నాటే కార్యక్రమం కూడా చేపట్టారు.



మానవహారంగా ఏర్పడి స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర నినాదాలను ప్రతిజ్ఞను చేయడంతో పాటు అందరితో చేయించారు. అంతకుముందు ఎమ్మెల్యే మాట్లాడుతూనే స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమానికి సంబంధించి అధికారులు చేపట్టే నిర్వహణపై అసహనం వ్యక్తం చేస్తూ అధికారులు పనితీరు మెరుగుపరుచుకోవాలని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే పాఠశాలలో ఎంత మంది విద్యార్థులు చదువుతున్నారు అనే విషయంపై అరా తీశారు. ఈ సందర్భంగా ఈ సమావేశంలో ఏఎంసీ చైర్మన్ ప్రతినిధి, మాజీ మండల మండల ఉపాధ్యక్షులు బైరిసింగి దినకర్ మాట్లాడుతూ తమ బంధపల్లి గ్రామంలో గిరిజన సహకార సంస్థ డిపో ఏర్పాటు చేయాలని, అడ్డివాడ, బందపల్లి, వెంకటాపురం తదితర గ్రామాల్లో నీటి సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, డమరు నుండి దబ్బగుడ్డి, మారేడుకోట నుండి ఎర్రమనుగూడ వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలని తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. తదుపరి గ్రామంలో ఉన్న సమస్యలపై ప్రజల వద్ద నుండి అర్జీలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మామిడి గోవిందరావు తోపాటు ఏఎంసీ చైర్మన్ చిన్నింటి గౌరమ్మ, పిఏసిఎస్ అధ్యక్షులు సలాన మోహనరావు, టిడిపి నాయకులు, ఏఎంసి చైర్మన్ ప్రతినిధి బైరిసింగి దినకర్, జడ్పిటిసి ఎండయ్య, నంబాల వెంకట్రావు, అనపాన రాజశేఖర్ రెడ్డి, ఎంపీడీవో నరసింహ ప్రసాద్ పండా, అధికారులు, ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, యువత మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు శివాజీ పరామర్శ



**మందస, జనవరి 24(వార్త):** తెలుగుదేశం పార్టీకి చెందిన ఇల్ల జోగారావు, కోనారి వల్లమ్మ మరణించారు. మందస మండలంలోని సొండిపూడి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఇల్ల జోగారావు అనారోగ్యంతో మరణించారు. అదేవిధంగా ఇదే గ్రామానికి చెందిన కొనారి వల్లమ్మ కూడా మృతి చెందగా రెండు కుటుంబాలను మాజీ మంత్రి గౌతు శ్యాంసుందర శివాజీ పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఇల్ల జోగారావు మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి జోగారావుతో ఉన్న అనుబంధాన్ని, కుటుంబ సభ్యులతో మాట్లాడి, ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అదే గ్రామానికి చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త కోనారి వల్లమ్మ మరణించారని తెలిసి వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించారు. ఆయనతో పాటు తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు భావన దుర్యోధన, లబ్బ రుద్రయ్య, రట్టి లింగరాజు, ముంజేటి చంద్రశేఖర్, ముదు ముంచి నవీన్‌కుమార్, చింతాడ లక్ష్మినారాయణ, మిస్క గణపతి, యానాది వాసు, కోనారి సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

## నవజ్యోతి సేవాసమితి అధ్యక్షునిగా 'డాక్టర్ కుమార్ నాయక్'



**మందస, జనవరి 24(వార్త):** నవజ్యోతి సేవాసమితి (రిజిస్టర్ నెంబర్ 282/1994)అధ్యక్షునిగా డాక్టర్ కుమార్‌నాయక్ ఎన్నికయ్యారు. 2026-27 రెండేళ్ల కాలానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా డాక్టర్ కుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా భాష్యం రవికుమార్ ,కోశాధికారిగా పుక్కల రాజేంద్ర, గౌరవాధ్యక్షులుగా డాక్టర్ నల్ల తిరుపతి సాహూ, చీఫ్ అడ్వైజర్ గా హనుమంతు మురళీమోహన్ దొర, ఉపాధ్యక్షులుగా కొండల ప్రకాష్, శీలా విజయ్ కుమార్, కార్యదర్శులుగా షేక్ రాజా, శంభు ప్రసాద్ బెహరా వ్యవహరిస్తారని నాయక్ తెలిపారు. మందస మండలంలోని బొగాబంద గ్రామంలో ప్రధాన కార్యాలయాన్ని ఏర్పాటు చేస్తూ, శ్రీకాకుళం జిల్లా పరిధిలో వయోవృద్ధులు, విభిన్న ప్రతిభావంతులు, నిరుపేద, నిరాశ్రయుల శ్రేయస్సుకు ఈ సేవాసమితి కృషి చేస్తుందని కుమార్ నాయక్ తెలిపారు.

## వైఎస్సార్ సీపీ బూత్ కమిటీల వింగ్ జనరల్ సెక్రటరీగా 'మార్పు వెంకటరమణ'



**మందస, జనవరి 24(వార్త):** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బూత్ కమిటీల వింగ్ జనరల్ సెక్రటరీగా మార్పు వెంకటరమణ(కృష్ణ) నియమితులయ్యారు. మందస మండలంలోని బిన్నళమాదనాపురం గ్రామానికి చెందిన వెంకటరమణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకునిగా ఉన్నారు. పార్టీ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరిస్తున్నారు. ఈ మేరకు వెంకటరమణ విలేకరులతో మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో శ్రీకాకుళం జిల్లా బూత్ కమిటీల వింగ్ జనరల్ సెక్రెటరీ గా నియమించిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. నియామకానికి ప్రోత్సహించిన శ్రీకాకుళం జిల్లా పార్టీ జిల్లా పార్టీ అధ్యక్షుడు, మాజీ ఉప ముఖ్యమంత్రి ధర్మాన కృష్ణదాస్, పలాస నియోజకవర్గ ఇన్చార్జ్ రాష్ట్ర డాక్టర్ల వింగ్ అధ్యక్షుడు, మాజీ మంత్రి డాక్టర్ సీదిరీ అప్పలరాజు, మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, పార్లమెంటరీ పార్టీ కన్వీనర్, మాజీ శాసన సభాపతి తమ్మినేని సీతారాం, సీఈసీ సభ్యుడు పిరియా సాయిరాజ్, జిల్లా, నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు వెంకటరమణ హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.

## ఘనంగా లోకేశ్ జన్మదిన వేడుకలు



**మందస, జనవరి 24(వార్త):** రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ శాఖామంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. మందస మండలంలోని హరిపురం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అట్టహాసంగా జరిగిన ఈ వేడుకల్లో తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడుతూ పలాస నియోజకవర్గం శాసనసభ్యురాలు గౌతు శిరీష ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగిందన్నారు. తెలుగు ప్రజల స్వరమై.. తెలుగుదేశానికి వరమై.. నవ్యంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో నడిపించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్న నాయకుడు, కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా ప్రతీ గ్రామానికి చేరువైన యువనేత, ప్రతీ ఇంటి మనిషిగా సొంతమైన చంద్రన్న వారసుడు తెలుగుజాతి గౌరవాన్ని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో నిలిపేందుకు విశేషమైన కృషి చేస్తున్నారన్నారు. తండ్రికి తగ్గ తనయుడుగా రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన భవిష్యత్ నాయకుడు, తెలుగుదేశం పార్టీ ఆశాజ్యోతి నారా లోకేష్ బాబు జన్మదినోత్సవం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా మందస మండలం హరిపురం-బాలిగాం జంక్షన్‌లో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. అనంతరం హరిపురం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పశు పోషణతోనే గిరిజనుల ఆర్థికాభివృద్ధి

**పాతపట్నం, జనవరి 25(వార్త):** పాడి పశువులు, గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం ద్వారా జీవనోపాధి పొందవచ్చునని పాతపట్నం మండలం రంకిణి గ్రామంలో శనివారం నిర్వహించిన పశు ఆరోగ్య శిబిరంలో కొరసవాడ పశు వైద్యులు డాక్టర్ అనిల్ తెలియజేశారు. ఈ పశు ఆరోగ్య శిబిరాన్ని రంకిని పంచాయతీ సర్పంచ్ బైదలాపురం సింహాచలం ప్రారంభించారు. శిబిరంలో గొర్రెలు, మేకలు, దుక్కి పశువులు, కోళ్లకు చికిత్సను అందించి, పశువులకు మందులు పంపిణీ చేశారు. ఆరోగ్య శిబిరంలో కొరసవాడ పశు చికిత్సాలయం పశువైద్య సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఉద్యోగాలకు 'శిక్షణ' విద్యార్థుల ఎంపిక



**మందస, జనవరి 24(వార్త):** శిక్షణ కోచింగ్ సెంటర్'లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులు ఉద్యోగాలకు ఎంపికైనట్టు శిక్షణ కోచింగ్ సెంటర్ సంస్థ డైరెక్టర్లు కొర్రాయి రమేష్, దుంపల వినయ్ చెప్పారు. మందస మండలంలోని హరిపురంలో గల శిక్షణ కోచింగ్ సెంటర్ కు చెందిన మందస మండలం బైరిసారంగపురం గ్రామానికి చెందిన కడమట దివాకర్(బీఎస్ఎఫ్), మందస గ్రామానికి చెందిన సిద్దార్ద్(సీఐఎస్ఎఫ్), నరసన్నపేట మండలం బారసల్లి గ్రామానికి చెందిన హర్ష(బీఎస్ఎఫ్), పలాస మండలం నెమలినారాయణపురం గ్రామానికి చెందిన లక్ష్మణ్(సీఐఎస్ఎఫ్) విజయం సాధించినట్టు తెలిపారు. తాజాగా విడుదలైన ఎస్ఎస్సీ జీడీ ఫలితాల్లో మందస మండలంలోని హరిపురంలో గల శిక్షణ కోచింగ్ సెంటర్ లో నలుగురు విద్యార్థులకి ఉద్యోగాలు వచ్చినట్టు సంస్థ డైరెక్టర్లు కొర్రాయి రమేష్, దుంపల వినయ్ పేర్కొన్నారు. ఉద్యోగాలు సాధించిన దివాకర్, సిద్దార్థ్, లక్ష్మణ్ లకు కోచింగ్ సెంటర్ తరుపున అభినందనలు తెలిపారు. రెండు సంవత్సరాల వ్యవధిలో 15మంది విద్యార్థులకి ఉద్యోగాలు వచ్చాయని, శ్రీకాకుళం, విజయనగరం నుంచి అనుభవజ్ఞులైన అధ్యాపకులతో బోధన జరుగుతున్నట్లు తెలిపారు.

నిరుద్యోగులు ఉద్యోగులుగా తీర్చిదిద్దబడాలంటే శిక్షణ సంస్థలో జాయిన్ అవ్వాలని కోరారు. మరిన్ని వివరాలకు 7673906370 నెంబర్ ను సంప్రదించాలని కోరారు.

# ప్రభుత్వ బడుల్లో పిల్లలను చేర్పించండి


**మందస, జనవరి 24(వార్త):** వసంత పంచమి సందర్భంగా మందస మండలంలోని అంబుగాశీ మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో సరస్వతీ దేవి పూజ నిర్వహించి, సామూహిక అక్షరాభ్యాసం జరిపించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కాసం శ్రీనివాసరావు తెలిపారు. గ్రామంలోని రెండు అంగన్వాడీ కేంద్రాల 20మంది విద్యార్థులు వారి తల్లిదండ్రులతో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొని, పురోహితులు కేశవరావు వేదమంత్రోచ్ఛరణతో తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు గున్న రమేష్, దాసరి ఈశ్వరరావు మాట్లాడుతూ నాణ్యమైన విద్య కొరకు విద్యార్థులను ప్రభుత్వ బడిలో చేర్పించి పాఠశాల అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కార్యక్రమంలో పాఠశాల ఎస్ఎంసీ సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు సంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా చీపి పంచాయతీలోని గిరిజన గ్రామమైన బొందికారి మండల పరిషత్ మోడల్ ప్రాథమిక పాఠశాలలో జ్ఞాన సరస్వతి విగ్రహావిష్కరణ జరిగింది. సవర బాలకృష్ణ, హరికృష్ణ, నాగేశ్వరరావు, ఉపాధ్యాయుల సహకారంతో విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. విగ్రహాన్ని మండల విద్యాశాఖ అధికారి మర్రిపాటి లక్ష్మణరావు



ఆవిష్కరించడమైనది. కార్యక్రమంలో ఎంఈఓ, దాతలు, పాఠశాల చైర్మన్, ప్రధానోపాధ్యాయుడు జి.దాలినాయుడు, ఎస్.రామచంద్రరావు, ఎస్.ఆదిలక్ష్మి, కె.తనూజ, పర్వీన్ బేగం, ఉపాధ్యాయులు పాల్గొనడం అయినది. కార్యక్రమంలో భాగంగా పాఠశాలలో ఉన్న విద్యార్థులకు ఎంఈఓ లక్ష్మణరావు నోటు పుస్తకాలు వితరణ చేశారు. కార్యక్రమానికి విచ్చేసి పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు వితరణ చేసిన మండల విద్యాశాఖ అధికారి లక్ష్మణరావు పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు తరపున ధన్యవాదాలు తెలిపారు.

## కె.నారాయణలో ఘనంగా తొలి అడుగు

**మందస, జనవరి 24(వార్త):** చిన్నారుల విద్యా ప్రయాణానికి శుభారంభంగా కె.నారాయణ హైస్కూల్?లో ఘనంగా 'తొలి అడుగు-అక్షరాభ్యాస మహోత్సవం' కార్యక్రమం జరిగింది. మందస మండలంలోని కుంటికోట సూర్యానగర్‌తో గల కె.నారాయణ హైస్కూల్‌లో వసంత పంచమి, మాఘ శుద్ధ పంచమి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమం భక్తి శ్రద్ధలు, ఆధ్యాత్మిక వాతావరణంతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రముఖ వేద పండితుల సమక్షంలో శ్రీసరస్వతీ దేవి పూజ, హోమం కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చిన్నారుల చేత సామూహిక అక్షరాభ్యాసం జరిపించి, వారి విద్యా జీవితానికి శుభారంభం చేశారు. కుంటికోట, పరిసర గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో తల్లిదండ్రులు, చిన్నారులు పాల్గొన్నారు. చిన్నారులు ఉత్సాహంగా అక్షరాలు రాయడం, తల్లిదండ్రులు ఆనందంతో వీక్షించడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక అందాన్ని తీసుకొచ్చింది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గుంట రోహిణిశంకర్, అరవింద్, బుద్దసూర్య మాట్లాడుతూ ఎల్ కెజీ, యూకేజీ తరగతులు పిల్లల జీవితంలో అత్యంత కీలకమైన దశలని తెలిపారు. ఈ దశలో పిల్లలకు సరైన అలవాట్లు, నేర్చుకునే ఆసక్తి, సానుకూల దృక్పథం ఏర్పడితే భవిష్యత్తులో విద్యా ప్రయాణం సాఫీగా సాగుతుందని పేర్కొన్నారు. కె.నారాయణ హైస్కూల్?లో ఎల్ కెజీ, యూకేజీ తరగతులను టెండర్ రూట్స్ అనే ప్రత్యేక భావనతో అమలు చేస్తున్నామని తెలిపారు. ఇవి కేవలం తరగతులు కాకుండా, పిల్లల భవిష్యత్తు విద్యకు పునాది వేసే ఎర్లీ ఎడ్యుకేషన్ పాత్ వే అని వివరించారు. అక్షరాభ్యాసం అనంతరం ఫిబ్రవరి, మార్చి, ఏప్రిల్ నెలలను టెండర్స్ రూట్స్ అబ్స్ ర్వేషన్ ఫేజ్ గా పరిగణించి, ప్రతీ చిన్నారి నేర్చుకునే విధానం, ఆసక్తులు, అలవాట్లు, స్పందనలను గమనిస్తూ ముందుకు తీసుకెళ్తామని యాజమాన్యం వెల్లడించింది. ఈ దశలో పిల్లలపై ఒత్తిడి లేకుండా, వారి సహజమైన అభివృద్ధిని గౌరవిస్తూ, సరైన మార్గదర్శకత్వం అందించడమే లక్ష్యమని తెలిపారు. ప్రి-ప్రైమరీ బోధనలో ప్రత్యేక శిక్షణ పొందిన,సర్టిఫైడ్ టీచర్లు పిల్లలకు బోధన అందిస్తున్నారని తెలిపారు. పిల్లల వయస్సు, మానసిక స్థితి, అవసరాలను అర్థం చేసుకుని, యాక్టివిటీ బేస్డ్ లెర్నింగ్, బ్రెయిన్ డెవలప్ మెంట్ యాక్టివిటీస్, హేండ్ ఐ కోఆర్డినేషన్, గ్రాస్, ఫైన్ మోటార్ స్కిల్స్ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తూ బోధన కొనసాగిస్తున్నారని పేర్కొన్నారు. ఆనందంగా నేర్చుకునే వాతావరణం కల్పిస్తున్నామని, పిల్లలు ఆనందంగా స్కూల్?కి రావడం, సహజంగా నేర్చుకోవడం, నెమ్మదిగా ఆత్మవిశ్వాసం పెంచుకోవడం ఈ విధానంలోని ప్రధాన లక్ష్యమని వివరించారు. పిల్లల విద్య కేవలం పుస్తకాలకు మాత్రమే పరిమితం కాకుండా, ఆలోచనా శక్తి, ఏకాగ్రత, అలవాట్లు, వ్యక్తిత్వ వికాసం దిశగా సాగాలన్నదే తమ ప్రయత్నమని తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న తల్లిదండ్రులు తమ పిల్లల విద్యా ప్రయాణానికి ఇంత సక్రమమైన ఆరంభం లభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఆధ్యాత్మిక వాతావరణంలో అక్షరాభ్యాసం జరగడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని తెలిపారు. తొలి అడుగు-అక్షరాభ్యాస మహోత్సవం శాంతియుతంగా, ఘనంగా విజయవంతంగా ముగిసిందని, కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో పాఠశాల టీచర్లు, సిబ్బంది, తల్లిదండ్రుల సహకారం ఎంతో కీలకమైందని వారు తెలిపారు.



## విద్యార్థులకు ఫీల్డ్ విజిట్




**ఇచ్ఛాపురం, జనవరి 25(వార్త):** ఇచ్ఛాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలఖుఎ 10 వ తరగతి విద్యార్థులు సమగ్ర శిక్ష ఆదేశాల మేరకు వృత్తి విద్యలో భాగమైన ఎలక్ట్రానిక్ ట్రేడ్ విద్యార్థులకు ఇండస్ట్రియల్ విజిట్ ప్రోగ్రాంలో భాగంగా సంతపేట వద్ద ఉన్న ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్‌ని సందర్శించారు. అక్కడ పవర్ సప్లై కి సంబంధించిన విష యాలు ఎలక్ట్రికల్ జేఈ గోవిందరావును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ప్రాక్టికల్ విషయాలపై అవగాహన తెచ్చుకుంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యారావు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల సభ్యులు, ఒకేషనల్ ట్రైనర్ జి.జ్యోతి, ఇతర ఉపాధ్యాయలు పాల్గొన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ



**జి.సిగడాం, జనవరి 24(వార్త):** విద్యార్థులు ఆరోగ్యంగా ఉన్నప్పుడే చదువుపై ఆసక్తి పెరుగుతుందని.. ప్రతీ ఒక్కరు చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని విద్యార్థి దశ నుంచే ప్రతిఒక్కరూ ఆరోగ్య సూత్రాలు పాటించాలని డాక్టర్ ప్రతిష్ట శర్మ తెలిపారు. విద్యార్థులకు ఉపాధ్యాయుల సమక్షంలో పలు ఆరోగ్య సూచనలు తెలిపారు. శనివారం భాతువ గ్రామ ప్రాథమిక పాఠశాలను ఆమె సందర్శించారు. విద్యార్థి దశలోనే ఆరోగ్య సమస్యలు గుర్తించి వాటిని నివారణ దిశగా మందులను పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. చర్మవ్యాధులు,రక్తహీనత, విటమిన్ లోపాలనను తదితర వ్యాధులను గుర్తించేందుకే విద్యార్థులకు పోర్డ్ కార్యక్రమం పెడుతున్నామని పెర్కొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఏఎన్ఎం మురళీవేణి, అశా కార్యకర్తలు సుశీల, సంతోషి, నారాయణమ్మ పాల్గొన్నారు.

## గొరకల మోహనరావు దాతృత్వం



**మందస, జనవరి 24(వార్త):** 'గొరకల మోహనరావు' దాతృత్వం చూపారు. మందస మండలంలోని రాంపురం పంచాయతీ తిమ్మల బిడిమి గ్రామానికి చెందిన మోహన రావు స్వామి వివేకానంద సేవాసమితి లో గౌరవ సభ్యునిగా పని చేస్తున్నారు. ఆయన పలు సేవా కార్యక్రమాలు చేస్తుంటారు. సామాజిక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటారు. మోహనరావుతో పాటు ఆయన కుటుంబం కూడా సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు అవుతుంటారు. దీనిలో భాగంగా రోడ్డుపై తిరిగే బిక్షాటకులు, అనాథలు, పేదలు, అభాగ్యులకు అన్నదానం చేశారు. స్వామి వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో దాతల సహకారంతో పలాస పరిసర ప్రాంతాలకు వెళ్లి, మరీ ఆహారాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ పేదలకు సేవ చేస్తూ.. సామాజిక సేవా కార్యక్రమాలను కూడా చేయడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. స్వామి వివేకానంద సేవాసమితికి సహకారం అందిస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఆకట్టుకున్న ఇంద్రజాల ప్రదర్శన



**ఇచ్ఛాపురం, జనవరి 25(వార్త):** శాంతినికేతన్ హై స్కూల్లో మ్యాజిక్ షో జరిగింది. ఇంద్రజాలికుడు భాస్కర్ బెహరా అద్భుతమైన ప్రదర్శన చేశాడు. విద్యార్థిని విద్యార్థులు అందరూ అలా చక్కగా తిలకరించారు. స్కూల్ చైర్ డి. కృష్ణమూర్తి రెడ్డి మాట్లాడుతూ మ్యాజిక్ అంటే అసాధ్యాన్ని సాధ్యం చేసేలా చేయడానికి ఉపాయాలు చేసే కళ . ఇంద్రజాలికులు వస్తువులను అదృశ్యం చేసేలా, మనస్సులను చదివేలా లేదా నేల నుండి తేలియాడేలా కనిపించడం ద్వారా ప్రేక్షకులను ఆశ్చర్యపరుస్తారు.ఈ మ్యాజిక్ షోల ఇంటరాక్టివ్ ఎలిమెంట్ పిల్లలలో పరివర్తనను కలిగిస్తుందని. ఇది వారి ఆత్మవిశ్వాసాన్ని పెంచడమే కాకుండా, వారు మ్యాజిక్?ను నియంత్రించినట్లుగా శక్తివంతంగా భావించేలా చేస్తుందిమ్యాజిక్ షో అనేది అన్ని వయసుల వారి దృష్టిని ఆకర్షించే ఒక ఉత్తేజకరమైన మరియు ఆహ్లాదకరమైన కార్యక్రమం. ఇంద్రజాలికుడు ప్రకృతి నియమాలను ధిక్కరించే వివిధ ఉపాయాలు మరియు భ్రమలను ప్రదర్శిస్తాడని అన్నారు. ఈ ఉపాయాలలో వస్తువులను అదృశ్యం చేయడం,పావురాలు టోపీల నుండి బయటకు లాగడం లేదా గాలిలోకి తేలడం కూడా ఉంటాయి అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజర్ కే.సి.పూరి ఉపాధ్యాయులు శంకర్, శ్రీధర్, రవి, రాజలక్ష్మి,శాంతి, మీనా, స్నేహ, పార్వతి, ప్రమీల, శిరీష పాల్గొన్నారు.

## ఏపిటీఎఫ్ మండల నూతన కార్యవర్గ ఎన్నిక

**ఇచ్ఛాపురం, జనవరి 25 (వార్త):** ఏపీటీఎఫ్ 257 జిల్లా కార్యదర్శి చాక్య , రాష్ట్ర కౌన్సిలర్ .రాజేష్ ఆధ్వర్యంలో ఇచ్ఛాపురం మండలంలో తొలిసారిగా మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కవిటి మండలం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు , వంశీకృష్ణ రాంబాబు, కృష్ణారావు, ప్రకాష్ , లింగరాజు, కందాన ధర్మారావు, నాగరాజు తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అధ్యక్షులుగా చింతాడ శ్రీహరి, ప్రధాన కార్యదర్శిగా జాడు నాగేశ్వరరావు ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా ఎ.కృష్ణారావు, కల్లి రామ మోహన్, పండి కృష్ణారావు, కార్యదర్శులుగా దుద్ది శంకర్, సీమల కృష్ణారావు, కె.తావణ్యం, దట్ట గణపతి, ఎఫ్.సుందరరావును ఎన్నుకున్నారు. జిల్లా కౌన్సిలర్లుగా సూరు జగదీశ్‌ను నియమించారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## ఇచ్ఛాపురంలో స్వర్ణ ఆంధ్ర-స్వచ్ఛ ఆంధ్ర ప్రతిజ్ఞ

**ఇచ్ఛాపురం, జనవరి 25 (వార్త):** ఇచ్ఛాపురం పురపాలక సంఘం పరిధిలోని స్థానిక ప్రభుత్వ బాలికల జూనియర్ కాలేజీలో "స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర", "జాతీయ ఓటర్ల దినోత్సవం" పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కమిషనర్ రమేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ 18 ఏళ్లు నిండిన వెంటనే ఓటరుగా గుర్తింపు పొందాలని, సరైన వ్యక్తిని ఎన్నుకోవాలని, ఓటు హక్కును తప్పకుండావినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా స్వచ్ఛ ఆంధ్ర కొరకు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రతపై పూర్తి అవగాహన కల్పించారు.

అనంతరం విద్యార్థులచే ఓటరు ప్రతిజ్ఞ మరియు స్వచ్ఛ ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ఉపేంద్ర కుమార్ , కళాశాల లెక్చరర్స్, సచివాలయ పర్యావరణ కార్యదర్శులు పాల్గొన్నారు.



# ముప్వల నగేష్ హత్య కేసును సీబీఐకి అప్పగించాలి

### -కాశీబుగ్గ బస్టాండ్ వద్ద గాంధీ విగ్రహం వద్ద బాధిత కుటుంబంతో బాబా ధర్నా

### -సినీ ఫక్కీలో దువ్వాడను అరెస్టు చేసిన పోలీసులు




**పలాస, జనవరి 24 (వార్త):** మత్స్యకార సామాజిక వర్గానికి చెందిన ముప్వల నగేష్ మరణించి దాదాపు 600 రోజులు గడిచినప్పటికీ ఇంతవరకు ఆ ఘటనపై ప్రభుత్వం స్పందించక పోవడం పట్ల నిరసనగా ప్రముఖ న్యాయవాది దువ్వాడ శ్రీధర్ ( బాబా) నేతృత్వంలో శనివారం కాశీబుగ్గ లో గల మహాత్మా గాంధీ విగ్రహం ముందు మృతుడి కుటుంబ సభ్యులతో పాటు నువ్వల రేవు గ్రామస్తులతో కలిసి ఆకస్మిక నిరసన కార్యక్రమం చేపట్టారు. వందలాదిమంది మత్స్యకారులు ప్లే కార్డులు చేపట్టి శివాని ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థి ముప్వల నగేష్ మృతి పై సిబిఐ విచారణ చేపట్టాలంటూ, చనిపోయిన కుటుంబానికి ఆదుకోవాలంటూ, వారంతా ముక్తకంఠంతో నినాదాలు చేశారు. ఒక దశలో మూడు రోడ్ల కూడలి నుంచి పలాస వైపు వెళ్లేందుకు ట్రాఫిక్ స్తంభించిపోయింది. శాంతియుతంగా కొనసాగిన ఈ నిరసన కార్యక్రమం కొనసాగినంతసేపు పలాసలో తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఈ సందర్భంగా న్యాయవాది దువ్వాడ శ్రీధర్ ( బాబా) ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ముప్వల నగేష్ అనే ఇంజనీరింగ్ విద్యార్థి ఎచ్చెర్ల లోని శివాని ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతుండగా అనూహ్యంగా మరణించాడని, అందుకు ఎంతవరకు ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం స్పష్టమైన సమాధానం చెప్పలేదని, గడచిన ఎన్నికలలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈ వ్యవహారంపై మాట్లాడుతూ, తాము అధికారులకు వస్తే వంద రోజులలో విచారణ చేపట్టి న్యాయం చేస్తామంటూ హామీ ఇచ్చారని దువ్వాడ శ్రీధర్ గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారులకు వచ్చి దాదాపు రెండేళ్లు అవుతున్న గాని ఇచ్చిన మాట నారా లోకేష్ తో పాటు జనసేన పార్టీ అధినేత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా మత్స్యకారుడైన ముప్వల నగేష్ కుటుంబానికి న్యాయం చేయలేకపోయారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. నిరుపేద మత్స్యకారులైన ముప్వల నగేష్ తల్లిదండ్రులు కటిక పేదరికం అనుభవిస్తున్నారని, నగేష్ చనిపోయి దాదాపు 600 రోజులు కావస్తున్న గాని ఇంతవరకు ప్రభుత్వం ఎందుకు స్పందించడం లేదో అర్థం కావడం లేదని, ప్రస్తుతం మృతుడి కుటుంబం వీధిన పడిందని, ఇంతవరకు ఈ కేసు ఎటువంటి పురోగతి సాధించలేదని, స్థానిక పోలీసులపై నమ్మకం లేకపోవడం వల్లే తాము సిబిఐ విచారణ కోరుతున్నామని దువ్వాడ శ్రీధర్ డిమాండ్ చేశారు. మృతుడు నగేష్ కుటుంబానికి న్యాయం జరిగే వరకూ వారికి అండగా నిలిచి శాంతియుతంగా పోరాటం చేస్తామని, తక్షణం శివాని ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం పై చర్య తీసుకోవడమే కాక , ఈ ఘటనకు బాధ్యులైన వారిని అరెస్ట్ చేయాలని, బాధిత మత్స్యకార కుటుంబాన్ని ప్రభుత్వం తక్షణం ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక దశలో నిరసన కార్యక్రమం కొనసాగుతుండగా కాశీబుగ్గ పోలీసులు రంగ ప్రవేశం చేసి ఎటువంటి అనుమతి లేకుండా నిరసన కార్యక్రమం చేపట్టడం నేరమని, తక్షణం ఈ నిరసన కార్యక్రమాన్ని విరమించాలంటూ పోలీసులు హుకుం జారీ చేశారు. దాంతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది. నాటకీయ పక్కిలో దువ్వాడ శ్రీధర్ కు అరెస్ట్ చేయడానికి బలవంతంగా పోలీసులు పోలీస్ వాహనం ఎక్కిస్తుండగా, నిరసన కార్యక్రమం చేపట్టిన మత్స్యకారులు వాహనాన్ని చుట్టుముట్టి బైఠాయించారు. తమకు న్యాయం జరిగే వరకు ఇక్కడే ఉండి నిరసన చేస్తామంటూ మత్స్యకారులు' పోలీసులు డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. కొద్దిసేపు మత్స్యకారులకు పోలీసులు మధ్య వాగ్వివాదశీ జరిగింది. ఎట్టి కేల కు పోలీస్ అధికారులు దువ్వాడ శ్రీధర్ తో ఫోన్లో మాట్లాడిన తర్వాత ఆయన్ని కాశీబుగ్గ పోలీస్ స్టేషన్ కు తరలించారు. నిరసనకారులు కూడా స్వచ్ఛందంగా పోలీస్ స్టేషన్ కి తరలి వెళ్లారు. తమకు న్యాయం జరగాలంటూ తమ తరపున న్యాయ పోరాటం చేస్తున్న దువ్వాడ శ్రీధర్ ను పోలీసులు బలవంతంగా తీసుకువెళ్లి అరెస్టు చేయడం సబబు కాదని, ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి మత్స్యకారుడైన ముప్వల నగేష్ కుటుంబానికి న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని వారంతా స్పష్టం చేశారు.

## ఘనంగా మానవతావాద పునస్మరణ సదస్సు



**సోంపేట, జనవరి 24(వార్త):** గత రెండు రోజులుగా విజయవాడలో నిర్వహించిన ఏకాత్మ మానవతావాద పునస్మరణ జాతీయ సదస్సు ఘనంగా జరిగిందని సోంపేట మండలానికి చెందిన బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి దున్న శ్రీనివాసరావు పేర్కొన్నారు. వార్త ప్రతినిధితో శనివారం ఆయన మాట్లాడుతూ అప్పట్లో దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆధ్వర్యంలో జరిగిన సదస్సు స్ఫూర్తితో ప్రస్తుతం సదస్సు నిర్వహించడం అయినదని అన్నారు. ఈ సదస్సులో రాష్ట్ర బిజెపి ప్రముఖులు పాల్గొన్నట్లు తెలిపారు.

## వాసుదేవుని సన్నిధిలో సరస్వతీపూజ

**మందస, జనవరి 24(వార్త):** శ్రీవాసుదేవుని సన్నిధిలో శ్రీసరస్వతీ పూజ భక్తి, శ్రద్ధలతో జరిగింది. చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు, వేదపండితులైన గోపినంబాళ్ల దాసుకూర్మాచార్యులు ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణల మధ్య చిన్నారుల చేత అక్షరాలను దిద్దించారు. వాసుదేవ పెరుమాళ్ సన్నిధిలో అక్షరాభ్యాసం చేయడం ఎంతో ఆనందంగా ఉందని రాంకుమార్ బెహరా దంపతులు తెలిపారు. మందస, గొప్పిలిలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా తల్లిదండ్రులు తమ పిల్లలను తీసుకువచ్చి ఆలయంలో అక్షరాభ్యాసం చేయించారు. శ్రీవాసుదేవుని అర్చకులు ప్రత్యేకాలంకృతుని కావించగా.. భక్తులు స్వామిని దర్శించుకుని, తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో అర్చకులు సచ్చిదానందపాడి, అనిల్ కుమార్ స్వామి, భక్తులు పాల్గొన్నారు.

## కవిటి జూ.కళాశాలలో స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర



**కవిటి జనవరి 24(వార్త):** కవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం " స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర " కార్యక్రమం నిర్వహించారు. ముందుగా విద్యార్థులు స్వచ్ఛాంధ్ర ప్రతిజ్ఞ చేశారు. అనంతరంఎ ర్యాలీ నిర్వహించారు. కళాశాల ప్రాంగణంలో మొక్కలు నాటి, నీరు పోశారు. తరువాత కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఇన్ చార్జి ప్రిన్సిపాల్ పి. హరి మాట్లాడుతూ స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో భాగంగా స్వచ్ఛ కళాశాలను ఏర్పాటు చేసుకోవాలని, పరిశుభ్రత ఆరోగ్యానికి మేలు చేస్తుందని అన్నారు. పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో స్వచ్ఛతా కార్యక్రమాలు నిర్వహించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ పిఒ జె. పాపారావు, జి. విష్ణుమూర్తి, డి. అనసూయ, డి.రమేష్, ఎల్. ఆనంద్, బి. అంజన, జనార్ధన్ రావు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అరకభద్రలో మందిర ప్రతిష్ఠ



**ఇచ్ఛాపురం, జనవరి 25 (వార్త):** ఇచ్ఛాపురం మండలం, అరకబద్ర గ్రామంలో హరేరామ, హరికృష్ణ మందిరం ప్రతిష్ఠ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఇచ్ఛాపురం నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త సాడి శ్యాంప్రసాద్ రెడ్డి , వైసిపి బి.సి విభాగం రాష్ట్ర కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్, ఇచ్ఛాపురం ఎంపిపి బోర పుష్ప, మాజీ ఎంపిపి కారింగి మోహన్ రావు, టి.బరంపురం సర్పంచ్ కారింగి త్రినాథ్, అరకబద్ర మాజీ సర్పంచ్ ప్రతినిధి బింగి నీలాద్రి, బిర్లంగి మాజీ సర్పంచ్ బాకి లక్ష్మీనారాయణ, తిప్పన ధనుంజయ, అరకబద్ర గ్రామ పెద్దలు హరేరామ, హరేకృష్ణ నామ సంకీర్తన యజ్ఞం నిర్వాహకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసిపి సమన్వయకర్తగా నియమితులైన శ్యాంప్రసాద్ రెడ్డి ని గ్రామస్థులు, కమిటీ పెద్దలు సాలువాతో సత్కారం చేశారు.

## ఉమా నీలకంఠేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి రూ. లక్ష విరాళం



**కొత్తూరు, జనవరి 24 (వార్త):** మెట్టూరు బిట్-1 పంచాయతీలో వెలసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధికి దాతలు తమ ఉదారతను చాటుకున్నారు. ఆలయ ప్రాంగణంలో (కాంపౌండ్ లోపల) టైల్స్ ఏర్పాటు చేయుటకు విశాఖపట్నం నివాసులు త్రిపురాణ రాంబాబు--సునీత దంపతులు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.అదపాకల శేషగిరి ఆధ్వర్యంలో ఈ విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ, ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని కొనియాడారు. ఆర్థిక సహాయం అందించిన రాంబాబు-సునీత దంపతులకు ఆలయ కమిటీ తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఆ పార్వతీ పరమేశ్వరుల ఆశీస్సులు ఆ దంపతులకు ఎల్లవేళలా ఉండాలని, వారు ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వర్ధిల్లాలని కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.

## జగన్ క్రెడిట్..చోరీకి పాల్పడుతున్న కూటమి



**పలాస, జనవరి 24 (వార్త):** భూ సర్వే పై చంద్రబాబు, కూటమి పెద్దలు క్రెడిట్ చోరీకి పాల్ప డుతున్నారని వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి బమ్మిడి దుర్యోధన రావు పేర్కొన్నారు. శనివారం పలాసలో ఆయన విలేకరులతో తో మాట్లాడుతూ రాష్ట్రంలో భూ సర్వే చేయాలని నిర్ణయించి, ప్రారంభించింది మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని, భూ సర్వే విషయంలో చంద్రబాబు చేస్తున్నది క్రెడిట్ చోరీనే అని అన్నారు. కేవలం రెండేళ్లలోపే కూటమి ప్రభుత్వం తీవ్ర ప్రజా వ్యతిరేకత ఎదుర్కొంటుందని చెప్పడానికి అనేక ఉదాహరణలు ఉన్నాయి అన్నారు. గడచిన ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలు తుంగలో తొక్కడం జరిగిందని, పెట్టుబడులు సదస్సు, దావోస్ పర్యటన అంటూ హడావుడి కూటమి ప్రభుత్వం చేస్తున్న గాని, ప్రజల జీవన ప్రమాణాలు మెరుగు పడకుండా, మరింత దిగజారే పరిస్థితి దాపురించిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ఎప్పటికైనా కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చడానికి తమకున్న ఆర్థిక వనరుల మీద అభివృద్ధి, సంక్షేమ పథకాలు చేపట్టాలని, గత వైఎస్ఆర్సిపి ప్రభుత్వ పథకాలు పేరు మార్చి కాపీ కొట్టవద్దని ఆయన హితవు పలికారు.

## ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

**ఇచ్ఛాపురం, జనవరి 24 (వార్త):** ఐసీడీఎస్ ప్రాజెక్టు ఆధ్వర్యంలో పురుషోత్తపురం జడ్పీ హైస్కూల్లో బాలికలతో సైకిల్ ర్యాలీ, మానవహారం, జాతీయ బాలిక దినోత్సవం నిర్వహించారు. బాలల హక్కులు, న్యూట్రిషన్ ఫుడ్, బాల్య వివాహాలు, చదువులో ఉన్నత విలువలు, భ్రూణ హత్యలు, పోక్సో చట్టం గురించి పీవో రాజేశ్వరి వివరించారు.



## యాప్‌లో కార్యకర్తల వివరాలు నమోదు చేయండి



**ఇచ్ఛాపురం, జనవరి 25 (వార్త):** ఇచ్ఛాపురం ఎంపీపీ చాంబర్లో నియోజక వర్గ, మండలం వైసీపీ సంస్థాగత నిర్మాణంలో భాగంగా కమిటీల నియామకం, కమిటీ కార్యవర్గంలో చేరిన కార్యకర్తల గుర్తింపు కార్డులకు ఫొటోలు, వారి ఓటర్ నంబర్లు నమోదు గురించి చర్చించారు. సమన్వయకర్త సాడి శ్యాంప్రసాద్ రెడ్డి నమోదుకు ప్రతి పంచాయతీ నుంచి కార్యకర్తలు సహకరించాలని సర్పంచ్‌లు, ఎంపీటీసీలను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి బి.సి విభాగం రాష్ట్ర కార్యదర్శి నర్తు నరేంద్ర యాదవ్, ఎంపిపి బోర పుష్ప, మాజీ ఎంపిపి కారింగి మోహన్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు పాతిర్ల రాజశేఖరరెడ్డి, వైస్ ఎంపిపి దువ్వ వివేకానంద రెడ్డి, సర్పంచ్ లు దుక్క ధనలక్ష్మి, గుజ్జు డిల్లీరావు, కారింగి త్రినాథ్, ఇసురు తులసీరాం, పిట్ట బాలరాజు, సాడి గురుమూర్తి, కుందేశి ప్రియ, ఎంపిటిసి ప్రతినిధి మరడ వలసయ్య, ఆశి పురుషోత్తం రెడ్డి, పిట్ట విశ్వనాథం, మాజీ జడ్.పి.టి.సి దక్కత నూకయ్య రెడ్డి, సల్ల దేవరాజు, మాజీ సర్పంచ్ బి మోహన్ దాస్. పార్టీ నాయకులు, ఆశి కృష్ణారెడ్డి, నగిరెడ్ల చిరంజీవి, రంగాల జానకిరాం రెడ్డి, బాకి లక్ష్మీనారాయణ, బింగి నీలాద్రి, కాళ్ళ నారాయణ, ఇసురు పరశురాం, ఇసురు యాదవ రెడ్డి, బొబ్బిలి దేవరాజు, జుత్తు కామేశ్వరరావు, భాస్కర్ రెడ్డి, కీలు ఉమాశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## భక్తి, శ్రద్ధలతో 'సూర్యోదయ'లో అక్షరాభ్యాసం



**మందస, జనవరి 24(వార్త):** శ్రీపంచమి సందర్భంగా మందసలోని 'సూర్యోదయ స్కూల్'లో సామూహిక అక్షరాభ్యాసం భక్తి, శ్రద్ధలతో జరిగింది. ప్రిన్సిపల్ పిల్లి లోకేశ్వరరావు ఆధ్వర్యంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం ఘనంగా జరిగింది.

భక్తి, శ్రద్ధలతో చిన్నారులకు ఓనమాలను నిర్వాహకులు దిద్దించారు. పండితుల మంత్రోచ్చరణల నడుమ, సంప్రదాయ పద్ధతుల్లో పిల్లలు తమ తొలి అక్షరాలను పలికించారు. సామూహిక అక్షరాభ్యాసాన్ని ఎంతో భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. చిన్నారుల విద్యాభ్యాసంలో తొలి అడుగుగా నిలిచే ఈ విశేషమైన కార్యక్రమానికి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు హాజరయ్యారు. హాజరైన అతిథులు పిల్లల భవిష్యత్తు వెలుగులా మారాలని ఆశీర్వదించారు.

మారుమూల గ్రామాలు, మందస నుంచి సుమారుగా పిల్లల హాజరుకాగా వేదపండితులు, పురోహితులు అధ్వర్యంలో సామూహిక అక్షరాభ్యాసం చాలా ఘనంగా నిర్వహించారు. పిల్లలకు చాక్లెట్స్, బిస్కెట్స్ పలక, బలపం పంచిపెట్టారు. సూర్యోదయ డైరెక్టర్ మోణింగి నాగేశ్వరరావు, కళ్యాణి దంపతులు, ప్రిన్సిపాల్ పిల్లి లోకేశ్వరరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని, సిరిపంచమి పండుగను విజయవంతంగా ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాళీచరణ్, కె.తులసీదాసు, వెంకటరావు, ధర్మారావు, ఉషారాణి, కె.మంజు, జయలక్ష్మిబెహరా, అశ్విని, ఆర్.మీనాక్షి, ఎ.మీనాక్షి, ఆర్.మీనా, బి.పవిత్ర, ఎం.ప్రియదర్శిని, భవానీగౌడో, సునీత, మాధవి, శ్రీవల్లి, దామోధర్, హేమంత్, ప్రవీణ్, పాడి ప్రధుశరద్, మీనాక్షి, ఉషారాణి, పి.విజయ, హారిక, కె.శిరీషా, ఆశారాణి, మాధురిలతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

## బీఎస్ పురంలో జాతీయ బాలికా దినోత్సవం

**మందస, జనవరి 24(వార్త):** జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా భైరిసారంగపురంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. ఐసీడీఎస్ మందస ప్రాజెక్టు ఆధ్వర్యంలో బేటీ బచావో-బేటీ పడావో కార్యక్రమం నిర్వహించారు.

కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ బాలికల విద్య, పోషణ చట్టపరమైన హక్కులు, వైద్య సంరక్షణ, రక్షణ, హింస, బాల్య వివాహాలు, చట్టపరమైన అవగాహన నినాదాలతో అవగాహన కల్పించారు. బాలికలపై నేటి సమాజంలో జరుగుతున్న అన్యాయాలు, అత్యాచారాలు, నేరాలు, మాదక ద్రవ్యాలపై వివరించారు. ఆరోగ్యం, నైపుణ్య విద్య, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాలు, ఋతుక్రమంలో జరిగే మార్పులు, సైబర్ నేరాలు, ఆడ పిల్లలను రక్షించే చట్టాలు, బాలికా సంరక్షణ, వసతి గృహాలు, గుడ్ టచ్, బ్యాడ్ టచ్, వివాహ వయస్సు, ఛైల్డ్ హెల్ప్ లైన్, మహిళా సంరక్షణ తదితర చట్టాలు, పథకాలపై సమగ్రంగా వివరించారు. ఆడపిల్లలను చదవిద్దాం, స్వేచ్ఛగా ఎదగనిద్దాం, బాల్య వివాహాలు వద్దు, చదువే ముద్దు, బాల్య వివాహాలు అరికట్టండి, బాలికలను ఎదగనివ్వండి అంటూ స్లోగన్స్ ఇచ్చారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు టీడీఎస్ ప్రసాదరావు, ఎస్.ఆనందరావు, ఉపాధ్యాయులు, అంగన్ వాడీ సూపర్ వైజర్ డి.రాజేశ్వరి, అంగన్ వాడీ సిబ్బంది, పాఠశాల సిబ్బంది, పాల్గొన్నారు.



## బీఎస్ పురంలో జాతీయ బాలికా దినోత్సవం




**ఇచ్ఛాపురం, జనవరి 25 (వార్త):** ఇచ్ఛాపురం,ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 10 వ తరగతి విద్యార్థులు సమగ్ర శిక్ష ఆదేశాల మేరకు వృత్తి విద్య లో భాగమైన ఎలక్ట్రానిక్ ట్రేడ్ విద్యార్థులకు ఇండస్ట్రీయల్ విజిట్ ప్రోగ్రాం లో భాగంగా సంత పేట వద్ద ఉన్న ఎలక్ట్రికల్ సబ్ స్టేషన్ ని సందర్శించి అక్కడ పవర్ సప్లై కి సంబంచిన విషయాలు ఎలక్ట్రికల్ జె ఈ గోవింద రావు నుఅడిగి తెలుసుకున్నారు.విద్యార్థులు ప్రాక్టికల్ విషయాలు పై అవగాహనా తెచ్చుకుంటారని పాఠశాల ప్రదానోపధ్యాయులు సూర్య రావు తెలిపారు. ఈ కార్యక్రమం లో పాఠశాల మెంబెర్స్ఒకేషనల్ ట్రైనర్ జి. జ్యోతి ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శంకరరావుకు ఎంఎల్ఏ శిరీష పరామర్శ



**మందస, జనవరి 24(వార్త):** కొంకడాపుట్టి పంచాయతీ కుల్లోగాం గ్రామానికి చెందిన ఎస్టీ సెల్ అధ్యక్షుడు సవర శంకరరావు ఇటీవల క్యాన్సర్ బారిన పడి అనారోగ్యంతో బాధపడుతూ విశాఖపట్నం మెడికవర్ కాన్సర్ హాస్పిటల్‌లో చికిత్స పొందు తున్నారు. విషయం తెలుసుకున్న పలాస నియోజక వర్గం ఎంఎల్ఏ గౌతు శిరీష ఆసుపత్రికి వెళ్ళి, శంకరరావు కలిసి ఆత్మీయంగా పరామర్శించారు. శంకర రావు ఆరోగ్య పరిస్థితిని డాక్టర్‌తో మాట్లాడి అడిగి తెలుసుకున్నారు. శంకరరావు కుటుంబానికి పూర్తి సహకారం అందిస్తామని శిరీష చెప్పారు.

## సోలార్ ఫెన్సింగ్‌తో అడవి పందుల నుంచి రక్షణ



**ఇచ్ఛాపురం, జనవరి 25 (వార్త):** భూర్జపాడు గ్రామంలో అడవి పందులు తదితర జంతువుల నుండి పంటల రక్షణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పంటలకు నష్టం కలగకుండా సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు ప్రాముఖ్యతపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సహాయ వ్యవసాయ అధికారి భవానీ శంకర్ రావు , మండల వ్యవసాయ అధికారి, అజయ్ కుమార్ గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొని రైతులకు మార్గదర్శనం చేశారు. అనంతరం రైతుల సమక్షంలో సోలార్ ఫెన్సింగ్ ఏర్పాటు విధానాన్ని ప్రత్యక్షంగా చూపించారు. రైతులు పాల్గొని ఈ విధానం పంటల రక్షణకు ఎంతగానో ఉపయోగపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. మినుము పెసలు పంటను ఫీల్డ్ లో పరిశీలించి సూచనలు చేశారు.

## ఓటు హక్కుపై అవగాహన అవసరం




**ఇచ్ఛాపురం, జనవరి 25 (వార్త):** ఓటు హక్కుపై అవగాహన అవసరం అని నియోజకవర్గ ఎన్నికల అధికారి పద్మావతి సూచనలు మేరకు డిప్యూటీ తహశీల్దార్ శ్రీవారి అన్నారు. ఈ నెల 25 న జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకుని తహశీల్దార్ కార్యాలయంలో విద్యార్థులకు అవగాహన నిర్వహించారు. ప్రతిజ్ఞ చేయించారు. అనంత రం ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీఎల్‌వోలు, వీఆర్‌ఓలు పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక



## 27న జాబ్ మేళా

శ్రీకాకుళం, జనవరి 24(వార్త): జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేటు రంగంలో ఉపాధి కల్పించేందుకు ఈ నెల 27న ప్రత్యేక జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి అధికారిణి కే. సుధ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు ఆర్టీసీ కాంప్లెక్స్ వెనుక ఉన్న నెహ్రూ యువ కేంద్రంలో ఈ ఎంపికలు జరుగుతాయని పేర్కొన్నారు. పేటీఎం సంస్థలో 55 ఫీల్డ్ సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టులు (అర్హత: 10వ తరగతి), విక్టరీ సోలార్ ఎనర్జీలో 10 సేల్స్ ఎగ్జిక్యూటివ్ పోస్టుల (అర్హత: డిగ్రీ) భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ ఎంపికల్లో పాల్గొనే పురుష అభ్యర్థులు 18 నుంచి 35 ఏళ్ల లోపు వయస్సు కలిగి ఉండాలని, ఎంపికైన వారికి నెలకు రూ. 15,500 నుంచి రూ. 17,000 వరకు వేతనం ఉంటుందని సుధ వివరించారు. ఆసక్తి గల అభ్యర్థులు ముందుగా www.ncs.gov.in వెబ్‌సైట్‌లో పేరు నమోదు చేసుకోవాలని, ఇంటర్వ్యూ సమయంలో తమ బయోడేటా, విద్యార్హత ధ్రువపత్రాలు, ఆధార్ కార్డుతో హాజరుకావాలని సూచించారు. మరిన్ని వివరాలకు స్థానిక ఉపాధి కార్యాలయంలో సంప్రదించాలని ఆమె కోరారు.

## ఉర్లాంలో ఘనంగా జాతీయ బాలికల దినోత్సవం

నరసన్నపేట, జనవరి 24(వార్త): ఉర్లాం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. మహిళా పోలీస్ ఆషా మహమ్మద్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థినిలకు ఆటల పోటీలు, వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి వారి ప్రతిభను వెలికితీశారు. పోటీలలో ప్రతిభ చూపిన విజేతలకు పాఠశాల హెచ్‌ఎం జి. భారతి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ హేమలత పాల్గొని విద్యార్థినిలను ఉత్సాహపరిచారు.



## నానో ఎరువులతో మేలు

**కోటబొమ్మాళి, జనవరి 24 (వార్త):** యూరియాను అవసరానికి మించి వాడటం వల్ల సాగు భూములు సారం కోల్పోయి, దీర్ఘకాలంలో నేల బలహీనపడే ప్రమాదం ఉందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. శనివారం నిమ్మాడలోని తన క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ రూపొందించిన 'మినుము సాగు' బ్రోచర్‌తో పాటు, యూరియా మితిమీరిన వినియోగం వల్ల కలిగే దుష్ప్రభావాలపై అవగాహన కల్పించే పోస్టర్లు, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రసాయన ఎరువుల వాడకం పెరగడం వల్ల నేలలో ఆమ్లత్వం పెరిగి, సేంద్రీయ పదార్థం తగ్గిపోతోందని అన్నారు. దీనివల్ల భూగర్భ జలాలు కలుషితమై ప్రజారోగ్యంపై కూడా ప్రభావం పడుతోందని హెచ్చరించారు. సాంప్రదాయ యూరియాకు బదులుగా రైతులు నానో యూరియాను విస్తృతంగా వినియోగించాలని పిలుపునిచ్చారు. తక్కువ మోతాదులో ఎక్కువ ఫలితాన్ని ఇచ్చే నానో యూరియా వల్ల పెట్టుబడి ఖర్చు తగ్గడమే కాకుండా, నేల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని వివరించారు. రైతులు తమ పొలాల్లో విచ్చలవిడిగా ఎరువులు వేయకుండా తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలని మంత్రి సూచించారు. నేల స్వభావాన్ని బట్టి సమతుల్య పద్ధతిలో ఎరువులు వాడితేనే నాణ్యమైన దిగుబడులు వస్తాయని, మినుము సాగులో విత్తన శుద్ధి నుంచి తెగుళ్ల నివారణ వరకు శాస్త్రీయ పద్ధతులు పాటించాలని పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో రైతులకు నానో యూరియాపై శిక్షణ ఇచ్చి, వారిని ఆధునిక సాగు దిశగా ప్రోత్సహించాలని ఆదేశించారు. మినుము సాగులో వచ్చే రసం పీల్చు పురుగులు, బూడిద తెగులు, మారుక మచ్చల పురుగు వంటి వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను కరపత్రాల ద్వారా రైతులకు చేరవేస్తున్నట్లు తెలిపారు. 2025-26 రబీ సీజన్?లో రైతులు వీటిని అనుసరించి లాభసాటి దిగుబడులు సాధించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి త్రినాథ స్వామి, ఏడీఏ జగన్మోహన్ రావు, ఏడీ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## 27న జడ్పీ బడ్జెట్ సమావేశం

**శ్రీకాకుళం, జనవరి 24 (వార్త):** జిల్లా ప్రజా పరిషత్ బడ్జెట్, స్థాయి సంఘ సమావేశాలను ఈ నెల 27న నిర్వహించనున్నట్లు జెడ్పీ ముఖ్య కార్యనిర్వహణాధికారి డి. సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 10:30 గంటలకు జిల్లా పరిషత్ నూతన సమావేశ మందిరంలో జెడ్పీ చైర్ పర్సన్ అధ్యక్షతన ఈ కార్యక్రమం జరుగుతుందని, రాబోయే ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్ ప్రతిపాదనలపై ఈ సమావేశంలో సుదీర్ఘంగా చర్చించనున్నారని ఆయన చెప్పారు. అభివృద్ధి పనుల పురోగతిపై స్థాయి సంఘ సభ్యులతో సమీక్ష నిర్వహిస్తామని, జిల్లాలోని ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరుకావాలని సీఈఓ కోరారు.

## పాత సామాన్లు ఇవ్వండి.. సరుకులు తీసుకోండి!

**శ్రీకాకుళం, జనవరి 24 (వార్త):** ఇంటిలో పేరుకుపోయిన పాత ప్లాస్టిక్, ఎలక్ట్రానిక్ వస్తువులను ఇచ్చి, వాటికి బదులుగా అవసరమైన కిరాణా సరుకులను పొందే వినూత్న 'స్వచ్ఛ రథం' కార్యక్రమాన్ని శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ ప్రారంభించారు. శనివారం మండలంలోని సిలగాం, సింగవలస గ్రామాల్లో ఈ రథాన్ని ఆయన జడ్పీ సీఈవో సత్యనారాయణతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రతి ఇల్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ వినూత్న విధానాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ప్రజలు తమ వద్ద ఉన్న పనికిరాని వస్తువులను స్వచ్ఛ రథానికి అందజేసి, చిన్న చిన్న గృహోపకరణాలు, సరుకులు తీసుకోవచ్చని సూచించారు. ఈ చైతన్య కార్యక్రమం ఆరోగ్యవంతమైన జీవన విధానానికి తోడ్పడుతుందన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలోనూ ఈ రథం పర్యటిస్తుందని, ప్రజలందరూ దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల అధికారులు, సచివాలయ సిబ్బంది, కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## పొరపాట్లకు తావియ్యవద్దు

**శ్రీకాకుళం, జనవరి 24 (వార్త):** అరసవల్లి రథసప్తమి వేడుకల నిర్వహణలో గతంలో జరిగిన చిన్నపాటి పొరపాట్లు కూడా ఈసారి పునరావృతం కాకూడదని, ఈ ఏడాది మనం అనుసరించే విధానమే భవిష్యత్తు ఉత్సవాలకు ఒక ఆదర్శవంతమైన ప్రామాణిక మార్గదర్శకం కావాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం సన్‌రైజ్ హోటల్‌లో ఎస్పీ కేవీ మహేశ్వరరెడ్డితో కలిసి నిర్వహించిన ఉన్నత స్థాయి సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. మరికొద్ది గంటల్లో స్వామివారి నిజరూప దర్శనం ప్రారంభం కానున్న నేపథ్యంలో, యంత్రాంగం అంతా అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. అధికారుల బాధ్యతలపై కలెక్టర్ కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రతి సెక్టార్‌కు కేటాయించిన డీఎస్పీలు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తమ సిబ్బందితో కలిసి గ్రూపులుగానే విధుల్లోకి రావాలని, బాధ్యతల మార్పిడి సమయంలో ఎక్కడా ఖాళీలు లేకుండా అంతే గ్రూపుగా వచ్చి బాధ్యతలు స్వీకరించాలని స్పష్టం చేశారు. క్యూలైన్లలో ఎండ తగలకుండా టెంట్లు ఏర్పాటు చేయాలని, ఉచిత లైన్లోని భక్తుల కోసం ప్రత్యేకంగా టీ, పాలు, బిస్కెట్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. సర్వీస్ లైన్లను కేవలం అత్యవసర సేవలకే వాడాలని, విధుల్లో ఉన్న ఏ ఒక్క ఉద్యోగి నుంచి కూడా ఆహారం అందలేదనే ఫిర్యాదు రాకూడదని హెచ్చరించారు. మొబైల్ టాయిలెట్ల వద్ద నిరంతర శుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక వసతులు కల్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు. శనివారం అర్ధరాత్రి నుంచి దర్శనాలు ప్రారంభమై ఆదివారం రాత్రి వరకు నిరంతరాయంగా కొనసాగుతాయని, సమన్వయం, సమయస్ఫూర్తితో ఈ ఉత్సవాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రతి సెక్టార్‌ను ఏఎస్పీ స్థాయి అధికారి పర్యవేక్షిస్తారని, భక్తులతో పోలీసులు ఎంతో మర్యాదపూర్వకంగా మెలిగేలా చూడాలన్నారు. "భక్తులు ఎంతో భక్తితో వస్తారు, వారి భావోద్వేగాలను గౌరవించాలి. ఎక్కడా తోపులాటలు జరగకుండా నిరంతరం అప్రమత్తంగా ఉండాలి" అని సిబ్బందికి సూచించారు. టికెట్ కౌంటర్ల వద్ద స్కానింగ్ యంత్రాలు మొరాయించకుండా చూడాలని, ఎల్ఈడీ స్క్రీన్ల ద్వారా నిరంతర నిఘా ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో వైద్య, ఆరోగ్య, ఫైర్, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ తదితర శాఖల అధికారులు, అదనపు ఎస్పీలు, డీఎస్పీలు, పాల్గొన్నారు.




# పరిసరాల పరిశుభ్రత.. ప్రతి పౌరుని బాధ్యత

*** జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్**

శ్రీకాకుళం, జనవరి 24 (వార్త): పరిసరాల పరిశుభ్రత కేవలం అధికారుల విధి మాత్రమే కాదని, అది ప్రతి పౌరుని సామాజిక బాధ్యత అని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పష్టం చేశారు. ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం మన ఇంటి నుంచే ప్రారంభం కావాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం నగరంలోని స్థానిక కోడి రామ్మూర్తి స్టేడియంలో స్థానిక ఎమ్మెల్యే గొండు శంకర్ తో కలిసి ఆయన ప్రతి నెల మూడో శనివారం నిర్వహిస్తున్న 'స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర' కార్యక్రమంలో పాల్గొని స్వయంగా చెత్తను ఏరుతూ స్ఫూర్తిగా నిలిచారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పరిసరాలను అద్దంలా ఉంచుకోవడం ద్వారానే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చని, ఆహ్లాదకరమైన వాతావరణం మనిషి శారీరక, మానసిక ఆరోగ్యానికి ఎంతో తోడ్పడుతుందని వివరించారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్ మాట్లాడుతూ.. నగరాన్ని పరిశుభ్రంగా తీర్చి



దిద్దేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని, ప్రజలు కూడా ఈ యజ్ఞంలో భాగస్వాములు కావాలని కోరారు. స్వచ్ఛత పాటించడం ద్వారానే మెరుగైన జీవన ప్రమాణాలు సాధ్యమవుతాయని పేర్కొన్నారు. అనంతరం స్టేడియం పరిసరాల్లో నేతలు, అధికారులు స్వయంగా చెత్తను తొలగించి పారిశుధ్య పనుల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం నగరపాలక సంస్థ శానిటేషన్ సిబ్బంది, డిఆర్డిఏ ఉద్యోగులు, పలువురు జిల్లా అధికారులు, పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

## అరసవల్లికి వచ్చే వాహనాలకు 'రూట్ మ్యాప్'

**శ్రీకాకుళం, జనవరి24 (వార్త):** అరసవల్లి క్షేత్రంలో సూర్యజయంతి వేడుకలకు వచ్చే భక్తుల వాహనాలతో నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా జిల్లా పోలీసు శాఖ స్పష్టమైన మార్గదర్శకాలను విడుదల చేసింది. వాహనాల రకం, వచ్చే మార్గాలను బట్టి ప్రత్యేక పార్కింగ్ స్థలాలను కేటాయించారు.

### వాహన పాస్ ఉన్న వారికి (విఐపి)..

వాహన పాస్ కలిగిన భక్తులు మిల్ జంక్షన్ - మామిడి తోట మార్గంగా ఆలయ ప్రధాన ఆర్చ్ వద్దకు చేరుకోవాలి. తమ వాహనాలను సూర్యతేజ కల్యాణ మండపం వద్ద కేటాయించిన వీఐపీ పార్కింగ్?లో నిలపాలి. దర్శనం ముగిశాక గుండ రమణ పెట్రోల్ బంక్, ఆదిత్య నగర్ కాలనీ, డీఈఓ కార్యాలయం మీదుగా ఉమెన్స్ కాలేజీ రోడ్డు ద్వారా సూర్య మహల్ జంక్షన్ వైపు వెళ్లాల్సి ఉంటుంది.

### నాలుగు చక్రాల వాహనాలు..

సూర్య మహల్ అలాగే సెవెన్ రోడ్ జంక్షన్ మార్గంగా వచ్చే భక్తులు తమ ఫోర్ వీలర్లను 80 ఫీట్ రోడ్డులోకి ప్రవేశించి, తెలుగు ముసలయ్య కాలనీ మీదుగా ఎల్.ఎన్. ఫంక్షన్ హాల్ ఎదురుగా ఉన్న ఖాళీ స్థలంలో పార్కింగ్ చేయాలి. తిరుగు ప్రయాణంలో వాటర్ ట్యాంక్ పక్క నుంచి 80 ఫీట్ రోడ్డుకు చేరి, వాంబే కాలనీ, పొట్టి శ్రీరాములు జంక్షన్ మీదుగా వెళ్లాలి.

### ద్విచక్ర వాహనాలు..

ద్విచక్ర వాహనాలపై వచ్చే భక్తులు 80 ఫీట్ రోడ్డు ద్వారా తెలుగు ముసలయ్య కాలనీకి చేరుకుని, విలువిద్య శిక్షణా కేంద్రం లేదా ఎల్.ఎన్. కల్యాణ మండపం వద్ద గల ఖాళీ స్థలాల్లో వాహనాలను నిలుపుకోవాలి.

### ఇతర మార్గాల నుంచి వచ్చే వారికి:

గార, అంపోలు మార్గంలో వచ్చే భక్తులు వాడాడ జంక్షన్ వద్ద నిర్దేశించిన ప్రదేశంలోనే పార్కింగ్ చేయాలి. వారు అసిరితల్లమ్మ ఆలయం వద్ద నుంచి రూ.100 లేదా ఉచిత దర్శనం లైన్లలోకి ప్రవేశించవచ్చు. వీరు తమ వాహనాలను వాడాడ జంక్షన్ వద్దే నిలపాలి. రూ.500 లేదా డోనర్ టికెట్లు ఉన్న గార మండలం భక్తులు మాత్రం వారి వాహనాలను అక్కడే నిలిపి కాలినడకన గుండ రమణ పెట్రోల్ బంక్ మీదుగా మామిడి తోట సమీపంలోకి చేరుకోవాలి. కుందువానిపేట, పీజే పేట, కలెక్టర్ ఆఫీస్ వెనుక వైపు నుంచి వచ్చే వారు కాజీపేట, అరసవల్లి వెలమ వీధి వద్ద వాహనాలు నిలిపి దర్శనానికి వెళ్లాలి. పలాస - నరసన్నపేట మార్గంలో వచ్చే బస్సులు గురజాడ కాలేజీ వద్ద డైవర్షన్ తీసుకుని, అంపోలు గ్రామం, అంపోలు జంక్షన్ మీదుగా వాడాడ జంక్షన్ వరకు వచ్చి భక్తులను దింపాలి. తిరిగి అదే మార్గంలో వెళ్లాల్సి ఉంటుంది.

# పార్టీ బలోపేతం, పెండింగ్ ప్రాజెక్టులపై వైసీపీ నేతల మంతనాలు

**కొత్తూరు,జనవరి 24 (వార్త):** జిల్లాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుండి పటిష్టం చేయడం, పెండింగ్‌లో ఉన్న కీలక ప్రాజెక్టుల పురోగతిపై పార్టీ సీనియర్ నేతలు సుదీర్ఘంగా చర్చించారు. శనివారం వైఎస్ఆర్సీపీ రాష్ట్ర క్రమశిక్షణా కమిటీ సభ్యులు, పాతపట్నం మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి జిల్లాలోని ముఖ్య నేతలను మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ మంత్రి ధర్మాన ప్రసాదరావు, వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ మంత్రి ధర్మాన కృష్ణదాస్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాంలను ఆమె విడివిడిగా కలిసి పలు రాజకీయ, అభివృద్ధి అంశాలపై చర్చలు జరిపారు. త్వరలోనే సంస్థాగత కమిటీల నియామక ప్రక్రియను పూర్తి చేయాలని, కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ పార్టీని సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లడమే లక్ష్యమని నేతలు స్పష్టం చేశారు. ప్రతి కార్యకర్త మనోధైర్యంతో ప్రజల పక్షాన నిలబడాలని పిలుపునిచ్చారు. జిల్లాలోని సాగునీరు, తాగునీటి ప్రాజెక్టుల ప్రస్తుత పరిస్థితిపై రెడ్డి శాంతి ఆందోళన వ్యక్తం చేశారు. గత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ హయాంలో హిరమండలం గొట్టా బ్యారేజిపై ప్రతిష్టాత్మకంగా చేపట్టిన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనులు ప్రస్తుతం మందకొడిగా సాగుతున్నాయని ఆమె పేర్కొన్నారు. కిడ్నీ బాధితుల కష్టాలను తీర్చేందుకు గత ప్రభుత్వం చేపట్టిన ఉద్దానం తాగునీటి ప్రాజెక్ట్ పనులు కూడా వేగవంతం కాకపోవడంపై నేతలు చర్చించారు. ఈ



కీలక ప్రాజెక్టులను త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేలా ప్రస్తుత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని నేతలు నిర్ణయించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ముఖ్యంగా జిల్లా అభివృద్ధి కోసం వైఎస్ఆర్సీపీ తరపున గళం విప్పాలని, అవసరమైతే ప్రజాక్షేత్రంలో పోరాటాలకు సిద్ధం కావాలని ఈ భేటీలో ఏకాభిప్రాయానికి వచ్చారు.

## స్వయం సహాయక సంఘాల మేళాను సద్వినియోగం చేసుకోవాలి

**నరసన్నపేట, జనవరి 24 (వార్త):** నాబార్డ్ ఆంధ్రప్రదేశ్ ప్రాంతీయ కార్యాలయం సహకారంతో, విద్యా ఫౌండేషన్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో నరసన్నపేట పట్టణంలో నిర్వహిస్తున్న స్వయం సహాయక సంఘాల మేళాను శుక్రవారం ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నాబార్డ్ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ మేళాను ప్రజలు సద్వినియోగం చేసుకుని గ్రామీణ ప్రాంత ఔత్సాహికులను ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. నరసన్నపేటలో ఈ మేళా నిర్వహించడంపై హర్షం వ్యక్తం చేస్తూ, స్వయం ఉపాధి అవకాశాల విస్తరణకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. మేళాలో పాల్గొన్న ఔత్సాహికులను వారి వ్యాపార వివరాలపై అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, నరసన్నపేటలో గతంలో ఏర్పాటు చేసిన గోగు నార శిక్షణా కేంద్రాన్ని పునఃసమీక్షించి పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. అలాగే బుడితి ఇత్తడి సామగ్రికి కేంద్ర ప్రభుత్వం జి.ఐ ట్యాగ్ కల్పించడంపై సంతోషం వ్యక్తం చేస్తూ, బుడితి ఇత్తడి ఉత్పత్తుల క్లస్టర్?ను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.



నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ మాట్లాడుతూ, ఈ మేళా ద్వారా గ్రామీణ ప్రాంత ఔత్సాహికులకు మార్కెట్ సదుపాయం కల్పించడంతో పాటు, అవసరమైన చోట బ్యాంక్ లింకేజీలు కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. విద్యా ఫౌండేషన్స్ అధ్యక్షులు ప్రసాద్ ఉదండరావు మాట్లాడుతూ, ఈ మేళాను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకుని గ్రామీణ వ్యాపారాలను ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాబార్డ్ జిల్లా అభివృద్ధి ప్రబంధకులు రమేష్ కృష్ణ, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసరావు, విద్యా ఫౌండేషన్స్ అధ్యక్షులు ప్రసాద్ పాల్గొన్నారు.

## క్రైం వార్తలు

### మూలిపాడులో వ్యక్తి అదృశ్యం

**మందస, జనవరి 24(వార్త):** మూలిపాడు గ్రామానికి చెందిన తెలుకుల మాధవరావు అనే వ్యక్తి కనిపించడంలేదని కుటుంబసభ్యులు తెలిపారు. రెండు రోజుల క్రితం వరకు గ్రామంలో ఉండేవాడని, హటాత్తుగా కనిపించడంలేదని ఆందోళన వ్యక్తం చేశారు. వలస కూలీగా ఇతర రాష్ట్రాలకు వెళ్లి జీవించేవాడన్నారు. అనంతరం గ్రామంలో ఉన్న



కొద్దిపాటి భూమిలో వ్యవసాయం చేసేవాడని భార్య చంద్రావతి చెప్పారు. 9515099920 అనే నంబరు తో ఫోన్ ఆయన వద్ద ఉందని, రెండు రోజులుగా ఫోన్ కూడా స్విచ్ ఆఫ్ అయి ఉందన్నారు. చామనచాయ రంగు కలిగి ఉంటాడని, ఎవరికైనా ఆచూకీ లభిస్తే.. 6301086857 అనే ఫోన్ నంబరును సంప్రదించి, వివరాలు అందివ్వాలని మూలిపాడు సర్పంచ్ గుసిరి వెంకటరావు కోరారు. కుటుంబ పరిస్థితి దృష్ట్యా మాధవరావు తిరిగి రావాలని సభ్యులు కోరారు.

### రోడ్డు ప్రమాదంలో బాలుడు మృతి




**జలుమూరు, జనవరి 24 (వార్త):** జలుమూరు మండలంలో శనివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో 14 ఏళ్ల బాలుడు మృతి చెందాడు. చల్లవానిపేట చెరువు మలుపు వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో జలుమూరుకు చెందిన ఋషి (14) అక్కడికక్కడే మృతి చెందాడు. అలాగే ద్విచక్ర వాహనాలపై ప్రయాణిస్తున్న చోదకులు సహా మరికొందరికి గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. ప్రమాదానికి గల కారణాలపై విచారణ చేపట్టినట్లు, చనిపోయిన వ్యక్తి తన పిన్ని ఇంటి వద్ద ఉండి జలుమురు ప్రభుత్వ బాలుర పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. జనన ధృవీకరణ పత్రం కోసం నరసన్నపేట తన చిన్నానతో వెళుతుండగా వాహనం ఢీకొంది. కేసు నమోదు చేశామని హెచ్‌సీ రాజశేఖర్ తెలిపారు.

## పాఠశాలల్లో 'బారిష్టర్ పార్వతీశం' నాటిక ప్రదర్శన

**నరసన్నపేట, జనవరి 24(వార్త):** ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో 'బారిష్టర్ పార్వతీశం' నాటికను ప్రదర్శించాలని విద్యాశాఖ శనివారం ఉదయం ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాల మేరకు నరసన్నపేట మండల కేంద్రంలోని పెద్ద పేటతో పాటు పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఈ నాటికను ప్రదర్శించారు. నాలుగో తరగతి తెలుగు వాచకంలో నాలుగో పాఠంగా ఉన్న 'బారిష్టర్ పార్వతీశం'పై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన కల్పించాలనే ఉద్దేశంతో ఈ నాటిక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ ఉప్పాడ శాంతారావు తెలిపారు. నాటిక ద్వారా పాఠ్యాంశాన్ని ఆసక్తికరంగా విద్యార్థులకు చేరువ చేయడంతో పాటు, నైతిక విలువలు, సామాజిక సందేశాలు తెలియజేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని అన్నారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో తెలుగు సాహిత్యంపై ఆసక్తి పెరుగుతుందని ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేశారు.



# ఎమ్మెల్యే గారు.. వంద రోజుల హామీ ఏమైంది!



*** మాటిచ్చి విస్మరించిన ఎమ్మెల్యే అంటూ విమర్శలు * ఓట్ల కోసమే పలకరింపులు * పనుల దగ్గరికి వచ్చేసరికి ముఖం చాటేసిన ప్రజాప్రతినిధి * పబ్లిసిటీ కోసం సిరసువాడ రోడ్డు పనులు ప్రారంభం * ఆ తర్వాత రోజే నిలిపివేసిన నిర్మాణం * రాళ్లు తేలి ప్రమాదకరంగా మారిన రహదారి * ఎమ్మెల్యే తీరుపై గ్రామస్థుల ఆగ్రహం**

కొత్తూరు, జనవరి 24 (వార్త): ఎమ్మెల్యేగా గెలిచిన వంద రోజుల్లోనే ఈ రోడ్డును పూర్తి చేసి మీ కష్టాలు తీరుస్తాను.. అంటూ మామిడి గోవిందరావు ప్రకటించారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత అట్టహాసంగా ఈ రోడ్డు నిర్మాణానికి గాను శిలాఫలకం వేశారు. భూమి పూజ కూడా చేశారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలు అధికారంలోకి వచ్చాక ఎలా గాలిలో కలిసిపోతాయో అనే దానికి సిరసువాడ-కుంటిభద్ర రహదారి అక్షరాలా రుజువు చేస్తోంది. ప్రస్తుతం ఈ రోడ్డును ఎమ్మెల్యే పూర్తి విస్మరించడం పట్ల స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాలుగా నరకం చూపుతున్న ఈ రహదారికి ఎప్పుడో మోక్షం లభిస్తుందన్న ఆశతో ఎదురుచూసిన ప్రజలకు మరోసారి తీవ్ర నిరాశే ఎదురైంది. పలుమార్లు పత్రికల్లో కథనాలు రావడంతో ఇటీవల ఎట్టకేలకు రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. అయితే పనులు ప్రారంభించిన రెండో రోజుకే నిలిచిపోయింది. కేవలం పబ్లిసిటీ కోసం చేసినట్టుగా, "తూతూ మంత్రం"లా పనులు మొదలుపెట్టి, రెండో రోజే యంత్రాలను వెనక్కి తీసుకెళ్లడం ప్రజల్లో తీవ్ర ఆగ్రహానికి దారి తీసింది. పనులు ఆగిపోవడం వెనుక అధికారుల నిర్లక్ష్యమా..? లేక ప్రజాప్రతినిధుల చిత్తశుద్ధి లోపమా..? అని గ్రామస్థులు ప్రశ్నిస్తున్నారు. దశాబ్దాల కల రెండో రోజే కరిగిపోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రస్తుతం ఈ రహదారి పరిస్థితి అత్యంత అధ్వానంగా మారింది. రోడ్డుపై ఉన్న రాళ్లు పూర్తిగా బయటకు వచ్చి ప్రయాణికులకు ప్రాణాంతకంగా మారాయి. క్షణం ఏమరపాటుగా ఉన్నా నేరుగా మార్చురీకే వెళ్లాల్సిన పరిస్థితి దాపురించిందని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్ కూడా రాలేని స్థితిలో రహదారి ఉండడం పాలకుల వైఫల్యానికి నిదర్శనమని స్థానికులు మండిపడుతున్నారు. 'వంద రోజుల్లో పూర్తి చేస్తానన్న ఎమ్మెల్యే ఇప్పుడు ఎక్కడున్నారు? ఇదేనా మీ పరిపాలన?' అంటూ గ్రామస్థులు తీవ్ర విమర్శలు గుప్పిస్తున్నారు. ఓట్ల కోసం పలకరింపులు... పనుల దగ్గరికి వచ్చేసరికి ముఖం చాటేయడమేనా నాయకుల తీరని ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే మామిడి గోవిందరావు స్పందించి, తూతూ మంత్రంగా కాకుండా పక్కాగా రహదారి పనులు పూర్తి చేయాలని, లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.



Printed and published and Owner by Chowdari Pramod Kumar , printed at Chowdari Printers, Near RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam-532001, AP.
Published at Near RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam-532001. Editor: Chowdari Pramod Kumar, E-mail:jatheeyavaartha@gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:2023/87546